ChimataMusic.com

# తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం

**చిత్రం: రుద్రవీణ(1988)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ??**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం

తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం

గగనాల దాకా అలసాగకుంటే..

మేఘాలరాగం ఇల చేరుకోదా??

తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం

**చరణం 1:**

వెన్నెల దీపం కొందరిదా?? అడవిని సైతం వెలుగు కదా!!

వెన్నెల దీపం కొందరిదా?? అడవిని సైతం వెలుగు కదా!!

ఎల్లలులేని.. చల్లని గాలి..

అందరికోసం.. అందును కాదా!!

ప్రతి మదినిలేపే.. ప్రభాత రాగం

పదే పదే చూపే.. ప్రధాన మార్గం

ఏది సొంతం కోసం కాదను సందేశం..

పంచే గుణమే పోతే ప్రపంచమే శూన్యం..

ఇది తెలియని మనుగడ కథ దిశనెరుగని గమనము కద!!

తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం!!

## చరణం 2:

బ్రతుకున లేని శ్రుతి కలదా.. ఎదసడిలోనే లయలేదా??

బ్రతుకున లేని శ్రుతి కలదా.. ఎదసడిలోనే లయలేదా??

ఏ కళకైనా.. ఏ కలకైనా..

జీవితరంగం వేదిక కాదా!!

ప్రజాధనం కాని.. కళావిలాసం..

ఏ ప్రయోజనం లేని.. వృధా వికాసం!!

కూసే కోయిల పోతే కాలం ఆగిందా??

పారే ఏరే పాడే మరో పదం రాదా??

మురళికి గల స్వరమున కళ పెదవిని విడి పలకదు కద!!

తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం

గగనాల దాకా అలసాగకుంటే.. మేఘాలరాగం ఇల చేరుకోదా??

**తరలిరాద తనే వసంతం.. తన దరికిరాని వనాలకోసం!!**